క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

హుజూర్‌నగర్ : పట్టణంలోని గోవిందపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కందుల గోపయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. గురువారం గోపయ్య మృతదేహానికి మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అతని కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సౌజన్య, నాయకులు ఆర్.వెంకటేశ్వర్లు, పి.రాజు, వేణు, భాస్కర్, రంజిత్, లక్ష్మీనర్సు, రాము, వెంకటేశ్వర్లు, అరుణ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మఠంపల్లి : మఠంపల్లి సమీపంలోని టీఎస్ మోడల్ స్కూల్‌లో 9, 10 తరగతులతో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు బోధించుటకు పీజీ, బీఈడీ చేసిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సాయిఈశ్వరి గురువారం ఒక ప్రకటనలో కోరారు. మోడల్ స్కూల్‌లో పీజీటీ జంతుశాస్త్రం- 1, పీజీటీ గణితం- 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ నెల 19 వ తారీకున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు డెమో క్లాసుల నిర్వహణ ఉంటుందని ఆసక్తి గల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాఠశాలకు హాజరు కావాలని కోరారు.

చిన్నారి ఆపరేషన్‌కు సాయం



నగదు అందజేస్తున్న వరుణ్

గరిడేపల్లి : మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన యడవల్లి నాగరాజు కుమారుడు 16 నెలల వయసు కలిగిన దేవాన్ష్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో అతనికి ఈ నెల 16వ తేదీన హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించాల్సి ఉండటంతో గురువారం ఆ గ్రామానికి చెందిన పోటిశెట్టి వరుణ్ చిన్నారి ఆపరేషన్ కోసం రూ. 35 వేల ఆర్థికసాయాన్ని నాగరాజు కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యడవల్లి చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లింగబోయిన రామకృష్ణ, పోలిశెట్టి శ్రీనివాస్, రాధిక, శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, సైదులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత



ఆకుపాములలో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న దాతలు

మునగాల : మండలంలోని ఆకుపాములలో బుధవారం ప్రమాదవశాత్తు గ్యాస్ సిలెండర్ లీకై గుడిసె దగ్ధమై సర్వం కోల్పోయిన దొంతగాని శ్రీను కుటుంబానికి గురువారం ఆపద్బాంధవ ఫౌండేషన్ ద్వారా ఆర్యాస్ యోగా అండ్ ఫిట్‌నెస్ సెంటర్ యోగా గురువు సంధ్య, విద్యార్థులు నిత్యావసర సరుకులతో పాటు ఆర్థికసాయం అందజేశారు. అలాగే కోదాడ మండలం పంతులు నాయక్ తండాలో నిరుపేద మహిళ బానోతు ఝాన్సీకి ఫిట్‌నెస్ సెంటర్ ద్వారా జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్‌తో పాటు నిత్యావసర సరుకులు అందజేసినట్లు తెలిపారు.

భగీరథ నీరు వృథా.. రోడ్డు బురదమయం



పోలేనిగూడెంలో పైప్‌లైన్ పగిలి వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

చిలుకూరు : మండలంలోని పోలేనిగూడెం గ్రామంలో గురువారం మిషన్ భగీరథ పైపులైన్ లీకై తాగు నీరు వృథాగా వీధుల్లో పారింది. గంటల తరబడి నీళ్లు వృథాగా పోయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. గత పదేళ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గొప్పగా చెప్పుకుంటూ రాష్ట్రఅవతరణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నా గ్రామాల్లో మా త్రం సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు.

పెండింగ్‌లో దరఖాస్తులు

నడిగూడెం : బీసీలలోని కులవృత్తుల కులాల వారికి ప్రభుత్వం అందించే రూ. లక్ష ఆర్థికసాయానికి దరఖాస్తు చేసుకోవడానికి ధ్రువీకరణ పత్రాల కోసం అర్హులకు తిప్పలు తప్పడం లేదు. ధ్రువీకరణ పత్రాల కోసం వారు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరుగుతున్నారు. గత వారం రోజులుగా సర్వర్ మొరాయిస్తోంది. దీంతో ఐదు రోజులుగా దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉంటున్నాయి. దరఖాస్తుకు గడువు తేదీ సమీపిస్తుండడంతో కుల, ఆదాయ పత్రాలు జారీకాక అర్హులలో ఉత్కంఠ నెలకొంది. ఉన్నతాధికారులు స్పందించి ధ్రువీకరణ పత్రాలు త్వరగా జారీ చేయాలంటున్నారు.

ఊరూరా 'పల్లెప్రగతి' వేడుకలు



చిలుకూరు : బేతవోలులో గ్రామ పంచాయతీ కార్మికులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, ప్రజాప్రతినిధులు



గరిడేపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చిలుకూరు: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండలంలోని బేతవోలు గ్రామంలో జరిగిన పల్లెప్రగతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు గర్వపడే విధంగా పల్లెప్రగతి జరుగుతుందన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. గ్రామాల అభివృద్ధికి పంచాయతీ కార్మికులు కీలకమని అన్నారు. అనంతరం పంచాయతీ కార్మికులను సన్మానించారు. ముందుగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య, ఎంపీటీసీలు వట్టికూటి ధనమూర్తి, నెమ్మాది సైదాబాబు, రైతు సమన్వయ సమితి జిల్లా నాయకుడు బజ్జూరి వెంకట్‌రెడ్డి, మండల కన్వీనర్ దొడ్డా సురేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్, సొసైటీ చైర్మన్లు బాషం సైదులు, అలసకాని జనార్దన్, వైస్ చైర్మన్ అక్కినపల్లి జానకిరామాచారి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ ఈదయ్య, పీఆర్ ఏఈ లక్ష్మారెడ్డి, ఆర్‌ఐ సీతయ్య, జీపీ సిబ్బంది, బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగులో కార్మికులది కీలకపాత్ర

చిలుకూరు : గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరచడంలో గ్రామ పంచాయతీ కార్మికులదే కీలకపాత్ర అని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని చెన్నారిగూడెం, చిలుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జరిగిన పల్లె ప్రగతి కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. అలాగే మండల వ్యాప్తంగా గల గ్రామ పంచాయతీ కార్యాలయల్లో పల్లె ప్రగతి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పంచాయతీ కార్మికులను సన్మానించారు.. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గరిడేపల్లిలో పల్లె ప్రగతి ర్యాలీ

గరిడేపల్లి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు పొనుగోడు, కట్టవారిగూడెం, లక్ష్మీపురం, గానుగుబండ, కోదండరాంపురం గ్రామాల్లో గురువారం పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లను సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పీఓఏలు ఆశాలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ లక్ష్యం

హుజూర్‌నగర్‌రూరల్ : పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిధిలోని వేపలసింగారంలో పల్లె ప్రగతి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డితో కలిసి ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. తదనంతరం జీపీ సిబ్బంది వారు ఘనంగా సన్మానించారు. వార్డు సభ్యులు సాముల హరిలీల, వరలక్ష్మి, రాజమోహన్, కార్యదర్శి పెండెం నాగమణి, జీపీ సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

మునగాల : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పల్లె ప్రకృతి వనం, నర్సరీ, వైకుంఠధామం పర్యవేక్షణకు సంబంధించి ఆయా గ్రామాలలో నిర్వహించిన గ్రామ సభలలో నివేదికలను చదివి వినిపించారు. తదనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం నుంచి మంజూరైన రెండు జతల దుస్తులు, బూట్లు, గ్లౌజులను అందచేసి వారిని సత్కరించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, అధికారులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శం

నడిగూడెం : తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శమని ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండల పరిధిలోని రామాపురంలో నిర్వహించిన పల్లె ప్రగతి దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాగా మండల వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించారు. తెలంగాణ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ ఎర్ర.లింగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

మోతె : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలతో కలిసి ర్యాలీలు నిర్వహించారు. గోపతండాలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎంపీపీ ముప్పాని ఆశ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో మల్టీపర్పస్ వర్కర్లను సన్మానించి వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే రాఘవాపురంలో సర్పంచ్ గంగులు ఆధ్వర్యంలో సుమారుగా 600 మందితో ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

మఠంపల్లి : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండా నాయక్ అన్నారు. గురువారం ఆమె మండలంలోని పెదవీడు, చౌటపల్లి గ్రామాలలో జరిగిన పల్లె ప్రగతి దినోత్సవంలో పాల్గొని పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసి ఘనంగా సత్కరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సిబ్బందిని సన్మానించారు. ఎంపీడీఓ మామిడి జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, సర్పంచ్‌లు సయ్యద్‌బీబీకుతుబ్, కృష్ణవేణినరేష్, చౌటపల్లి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ కొండేటి రామిరెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరణ

పాలకవీడు : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలో గ్రామాల్లో గురువారం పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. పంచాయతీ కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి డీటీడీఓ ఎస్.శంకర్, ఎంపీ దయాకర్, సర్పంచ్‌లు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

పాలకవీడు : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని మిగడంపహాడ్‌తండా సర్పంచ్ భూక్యా రాంబాయి అన్నారు. గురువారం గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి గ్రామస్తులు, వార్డు సభ్యులతో కలిసి ఆమె శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించి మాట్లాడారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా గోపాల్, భూక్యా రవినాయక్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

నేరేడుచర్ల : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కల్లూరు గ్రామంలో పల్లె ప్రగతి దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లెపంగ నాగరాజు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను సత్కరించి వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎంపీటీసీ నందిపాటి నాగవేణి, గురువయ్య, పంచాయతీ కార్యదర్శి పద్మ, స్పెషల్ ఆఫీసర్ సైదులు, వార్డు సభ్యులు రెడపంగు ఉపేందర్, కోదాటి కృష్ణయ్య, అంగన్‌వాడీ టీచర్ భూదేవి, సబ్జాతా, వీవీకేలు రాజ్యం, సుక్కమ్మ, ఆశ వర్కర్లు ఉపేంద్ర, రాణి, సైదమ్మ తదితరులున్నారు.



చిలుకూరు జీపీ కార్యాలయంలో కార్మికులను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్



నేరేడుచర్ల : కల్లూరులో పారిశుద్ధ్య కార్మికుడికి దుస్తులు హెల్మెట్ అందజేస్తున్న సర్పంచ్ నాగరాజు



మునగాలలో గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ ఉపేందర్



నడిగూడెం : రామాపురంలో ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ జ్యోతి, తదితరులు



మఠంపల్లి : పెదవీడు గ్రామంలో ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ పార్వతి, మహిళలు, తదితరులు



పాలకవీడు : గ్రామపంచాయతీ కార్మికులను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



పాలకవీడు : గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ రాంబాయి

వైభవంగా నారసింహుడి నిత్య కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని గురువారం అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, నిత్యహగ్నిహోత్రి, మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం చేపట్టారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు అష్టోత్తర, సహస్ర నామార్చన, కుంకుమార్చనలు గావించారు. అదేవిధంగా నూతన పట్టు వస్త్రాలంకరణతో స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదాన్ని రక్తిగట్టించారు. అనంతరం కల్యాణోత్సవంలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, రక్షాబంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణను వేద మంత్రోచ్చరణాలతో వైభవంగా నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలతో మహా నివేదన గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక చైర్మన్ చెన్నూరు విజయ్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



ర్యాలీ నిర్వహిస్తున్న ఏఎస్‌ఐ కృష్ణమూర్తి, తదితరులు

మునగాల : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునగాల ఏఎస్‌ఐ కృష్ణమూర్తి కోరారు. గురువారం మండలంలోని బరాఖతగూడెంలో పలువురు గ్రామపెద్దలు, యువత సాయంతో ఆయన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, కొందరు నేరగాళ్లు ఆన్‌లైన్‌లో మోసాలకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ నేరం జరిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.

లాసెట్‌లో మోతె విద్యార్థి ప్రతిభ



గోపాలకృష్ణ

మోతె : ఉస్మానియా యూని వర్సిటీ లాసెట్ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో మోతె మండల కేంద్రానికి చెందిన బొల్లం గోపాలకృష్ణ 100 మార్కులకు 90.47 మార్కులు సాధించాడు. ఈయనకు రాష్ట్ర స్థాయిలో 10వ ర్యాంక్ వచ్చింది.

జానిమియా మృతి తీరని లోటు

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



జానిమియా మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

గరిడేపల్లి : సీపీఎం సీనియర్ నేత పటాన్ పెద్ద జానిమియా మృతి చెందడం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కట్టవారిగూడెం గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు పటాన్ పెద్ద జానిమియా వడదెబ్బతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రంగన్న.. జానిమియా మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరిడేపల్లి జానిమియా మండలంలోని కట్టవారిగూడెం, మంగాపురం, రాయినిగూడెం గ్రామాల్లో కమ్యూనిస్టు పార్టీ బలోపేతాని కృషి చేశారని అన్నారు. పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందన్నారు. కార్యక్రమంలో సీపీఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగారపు పాండు, మండల కార్యదర్శులు హుస్సేన్, ఎస్కే యాకుబ్, పటాన్‌బైబలి, సర్పంచ్ మీసాల అపర్ణ, నాయకులు లక్ష్మయ్య, మట్టయ్య, వెంకన్న, యోనా, వెంకటేశ్వర్లు, బైబెల్లి, రఫీ, సాయి తదితరులున్నారు.

కోదాడ పట్టణ సమగ్రాభివృద్ధే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్ పర్సన్ శిరీష

కోదాడ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ ఇచ్చిన ఆదేశాల ప్రకారం శుక్రవారం కోదాడ పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబోయే కార్యక్రమంలో పట్టణ ప్రజలు, వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష కోరారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సాధారణ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కోదాడ పట్టణాభివృద్ధే లక్ష్యంగా తమ పాలకమండలి పనిచేస్తుందన్నారు. రూ.కోటి పది లక్షల అభివృద్ధి పనులకు ఈ సందర్భంగా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషిచేస్తున్న పాలకమండలి సభ్యులకు, అధికారులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్ పర్సన్ వెంపటి పద్మ, ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు ఉద్యమం

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

చిలుకూరు : చిలుకూరులోని హరిజనవాడలో నూతనంగా నిర్మించిన సత్తెమ్మ దేవాలయాన్ని గురువారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వర్గీకరణ సాధించేంత వరకు ఉద్యమం చేస్తామన్నారు. కాగా చిలుకూరు హరిజవాడకు వచ్చిన మందకృష్ణ మాదిగకు నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కోటేష్ మాదిగ, మండల అధ్యక్షుడు మల్లెంపంగు సురిబాబు, జిల్లా, మండల నాయకులు సిద్దెల శ్రీను, రామకృష్ణ, నూకపంగు వెంకటి, కందుకూరి లచ్చయ్య, కందుకూరి రాకేష్, వీరబాబు, అమరారపు ఉపేందర్, పాపయ్య, గురవయ్య, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై గ్రామదేవతల చల్లనిచూపు ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



వరదాపురంలో గ్రామదేవతలకు పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, సర్పంచ్ తదితరులు

మఠంపల్లి : గ్రామ దేవతల చల్లనిచూపుతో సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలతో గ్రామాలు అభివృద్ధి చెందాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు నలమాద ఉత్తమ్‌పద్మావతిరెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని వరదాపురంలో గ్రామదేవతలు పెద్దమ్మ, అంకమ్మ, ముత్యాలమ్మ, బొడ్రాయి ప్రతిష్ఠించి పదహారు రోజులు అయిన సందర్భంగా నిర్వహించిన ఉత్సవానికి ఆమె హాజరై ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. అనంతరం ఆలయం వద్ద, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బచ్చలకూరి అఖిలబాబు ఆధ్వర్యంలో ఆమెను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ అరుణాసైదులు, వల్లపుదాసు దుర్గయ్యగౌడ్, విశ్వనాధుల శ్రీనివాస్, బుడిగె కాశయ్య, లింగయ్యగౌడ్, తదితరులు ఉన్నారు.



సత్తెమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మంద కృష్ణ మాదిగ

కల్నల్ సంతోష్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



కల్నల్ సంతోష్‌బాబు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆయన కుటుంబసభ్యులు, తదితరులు

కోదాడఅర్బన్ : దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు కల్నల్ సంతోష్‌బాబు అని పలువురు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అన్నారు. గురువారం కోదాడలో సంతోష్‌బాబు మూడవ వర్ధంతిని కోదాడ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్నల్ సంతోష్ బాబు సతీమణి సంతోషి, ఆమె పిల్లలు, కుటుంబ సభ్యులతో కలిసి కోదాడలోని కల్నల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో పాల్గొని ఆమె మాట్లాడారు. ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సైనికుల జీవితాల త్యాగ ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా బతుకుతున్నామన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సంతోష్‌బాబు విగ్రహాన్ని కోదాడలో ఏర్పాటు చేసేందుకు అహర్నిశలు కృషి చేసిన విగ్రహం ఏర్పాటు కమిటీ అధ్యక్షుడు జగనీప్రసాద్‌ను, వాసవీ యూత్ క్లబ్ సభ్యులను సంతోష్‌బాబు సతీమణి సంతోషి అభినందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు పయిడిమర్రి సత్యబాబు, రాయపూడి వెంకటనారాయణ, గరిణే శ్రీధర్, వాసవీ, యూత్ క్లబ్, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

దాహార్తి తీర్చని మున్సిపల్ చలివేంద్రం

- అలంకారప్రాయంగా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద చలివేంద్రం
- పార్కింగ్ స్థలంగా ఉపయోగిస్తున్న వాహనదారులు



మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట చలివేంద్రంలో బైక్ పార్కింగ్ చేసిన వాహనదారుడు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలో మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మున్సిపాలిటీ అధికారులు ఏర్పాటు చేసిన చలివేంద్రం పార్కింగ్ స్థలంగా మారింది. చలివేంద్రంలో ఖాళీ కుండలే దర్శనమిస్తుండటంతో వివిధ పనుల మీద కోదాడకు వచ్చే ప్రజలు తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఎండలు మండిపోతున్నా చలివేంద్రం నిర్వహణపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ చలివేంద్రం పక్కనే ఒక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ. 5కే భోజనం పెడుతున్నారు. దీంతో అక్కడ భోజనం చేసిన పేదలు ఈ చలివేంద్రంలోనే నీరు తాగేవారు. కానీ ఇప్పుడు చలివేంద్రంలో నీరు లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ఇక చలివేంద్రం అలంకారప్రాయంగా మారి, చలివేంద్రంలోనే వాహనాలను పార్కింగ్ చేస్తున్నా మున్సిపల్ అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. అసలే ఎండలు మండిపోతున్నాయని ఇప్పటికైనా చలివేంద్రంలో నిత్యం నీరు అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

సోలిపేట పాల సొసైటీ చైర్మన్‌గా సురేందర్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని సోలిపేట గ్రామం పాల సొసైటీ చైర్మన్‌గా చల్లా సురేందర్‌రెడ్డిని పాల సొసైటీ సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సురేందర్‌రెడ్డి ఎన్నిక కావడం ఇది 7వ సారి. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి ఎన్నికపత్రం తీసుకొని మాట్లాడారు. పాడి రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పాల సొసైటీకో ఆప్షన్ సభ్యుడిగా కందుల కుశలవరెడ్డి, డైరెక్టర్లుగా మారం శేషరెడ్డి, సల్లా పుల్లారెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు చల్లా రాఘవరెడ్డి, కందుల అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.